విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, మార్చి 2024

తాగు నీరు కలుషితం

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని నందలపాడు మున్సిపల్ వాటర్ ట్యాంక్ నుండి నందలపాడు, శ్రీనివాసపురం కాలనీలకు కొళ్ళాయిలకు తాగు నీరు విడుదల చేసే వాళ్ల గుంతలోకి మురుగు నీరు కలుషితమ వుతోంది. దీంతో నందలపాడు, శ్రీనివాసపురం కాలనీలో ఉన్న ప్రజలు కలుషిత నీరు తాగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు వచ్చి అనారోగ్యానికి గురవుతున్నామని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు దుర్వాసన వస్తుందని వాపోతు న్నారు. మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను, కొల్లాయి పన్ను తదితర పన్ను ల వసూళ్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల పైన చూపా లన్నారు. ఇప్పటికైనా మున్సి పల్ ఇంజ నీరింగ్ అధికా రులు క్షేత్ర స్థాయిన పరిశీ లించి తాగు నీటిలోనికి మురుగు నీరు కలు షితం అవ్వకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటు న్నారు. ఈ విషయం ఇంజనీరింగ్ ఏఈ తేజను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదు. తాను క్షేత్రస్థాయిన పరిశీలించి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు.

కర్నాటక లిక్కర్ విక్రయిస్తున్న నిందితుడి అరెస్టు

విశాలాంధ్ర – అనంతపురం వైద్యం: జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు కర్నాటక లిక్కర్ విక్రయిస్తున్న నిందితుడు రమేష్‌ను అరెస్టు చేశారు. పక్కాగా రాబడిన సమాచారం మేరకు సిఐ ప్రతాపరెడ్డి, ఎస్సై నాగమధుల ఆధ్వర్యంలో స్థానిక వికలాంగుల కొట్టాలకు చెందిన ఇతనిని అరెస్టు చేసి 864 టెట్రా పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. కర్నాటక రాష్ట్రం బళ్లారి నుండీ కొనుగోలు చేసి టెట్రా పాకెట్లను అక్రమంగా తరలించి అనంతపురంలో అధిక సొమ్ముకు విక్రయిస్తున్నాడు. ఇతనిపై ఇదివరకే కుందిర్పి పోలీసు స్టేషన్, అనంతపురం సెబ్ పోలీసు స్టేషన్లలో మూడు కేసులు ఉన్నాయి.

విద్యార్థులకు మజ్జిగ ప్యాకేట్ల పంపిణీ

విశాలాంధ్ర–డి.హీరేహాళ్: రాయదుర్గం పట్టణంలోని బాల గంగాధర తిలక్ హైస్కూల్ నందు 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ ప్యాకేట్లను పంపిణీ చేశారు. అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కావలి ఈశ్వర్, మండల వైస్ ప్రెసిడెంట్ రుద్రలు పరీక్షలు రాయడానికి వెళుతున్న విద్యార్థులకు మజ్జిగ ప్యాకేట్లను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర–బొమ్మనహాల్: మండలంలోని వివిధ గ్రామా ల్లోని వివిధ పార్టీలకు చెందిన 50 కుటుంబాలు బుధవారం ఉంతకల్లు గ్రామంలో ఏపీసీసీ స్టేట్ ఓబీసీ జనరల్ సెక్రెటరీ చిన్న ప్పయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మండలంలోని హరే సముద్రం కలవల్లి దేవగిరి బొల్లనగుడ్డం గ్రామాలకు చెందిన ఉపేంద్ర, వన్నప్ప, గోవిందు, జగదీష్ ఆంజనేయులు, సోమశేఖర్, మారుతి వీరితో పాటు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఓపెన్ ఇంటర్‌కు 2351 మంది హాజరు

విశాలాంధ్ర – జెఎన్‌టియుఏ: ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా ఇంగ్లీష్ పరీక్ష మధ్యాహ్నం 2:30 నుండి 5:30 గంటల వరకు పరీక్ష జరగగా 2351 మంది హాజరు కాగా.. 1977 మంది గైరహాజరు. ఓపెన్ ఎస్ఎస్సి 781 మంది హాజరు. 75 మంది గైర్హాజరు అయ్యారని ఏసి గోవింద నాయక్ తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా కొనసాగుతాయని పేర్కొన్నారు.

వంద మంది వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర–పామిడి : పట్టణంలోని టీడీపీ నాయకుల పరిచయంలో బాగంగా బుధవారం గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు సోదరులు నారాయణ, నారాయణస్వామి, తనయుడు ఈశ్వర్ పలువురు నాయకులను కార్యకర్తలను కలిసారు. ఈ సందర్భంగా వడ్డేవీధి,ఎంగమనాయుడు కాలనీ వాసులు వైసీపీకి చెందిన దాదాపు వంద మంది కుటుంబ సభ్యులకు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైయస్సార్ అరాచక పాలనకు చెమగితం పాడాల్సిన అవసరం వచ్చింది. 2024 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుందాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కత్రిమల ప్రభాకర్ చౌదరి, టిడిపి మండల కన్వీనర్ ముసలిరెడ్డి, మాజీ యంపిటిసి జింకలసంజీవ, తూర్పింటి ఓబులేసు, బోయ అశోక్, భోగేశ్వర సుబ్బారెడ్డి, పూల దొడన్న, బాలు నిమ్మకాయల ప్రసాద్,సోమశేఖర, నిమ్మకాయల శీనివాసులు,గేటు సుంకిరెడ్డి, పసుల నాగరాజు, కడ్డీల రాజు,చంద్రాచారి,రాఘవాచారి, ఆర్ కె రవి,తదితరులు పాల్గొన్నారు.

రైతుల నుంచి వడ్డీ మాత్రమే తీసుకుని రెన్యువల్ చేయాలి : ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర–కణేకల్లు: గత ఏడాది ఈ ఏడాది వర్షాలు లేక రైతుల తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని యూనియన్ బ్యాంక్ రైతుల నుండి వడ్డీ మాత్రమే కట్టుకొని రెన్యువల్ చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జై చంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన యూని యన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్‌కి, కనేకల్ బ్రాంచ్ మేనేజర్‌కి వినతి పత్రం సమర్పించారు. రైతు సంఘం నాయ కులు జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ కనేకల్‌లో గల రెండు సొసైటీ బ్యాంకులో స్టేట్ బ్యాంకు గ్రామీణ బ్యాంకు రైతులు రుణాలు తీసుకున్న బాకీ కి రీ షెడ్యూల్ కోసం వడ్డీ మాత్రమే కట్టించుకుం టున్నారని తెలిపారు. కానీ ఒక్క యూనియన్ బ్యాంకు మాత్రమే వడ్డీ అసలు కట్టించు కోవడం వలన రైతులు పెద్ద మొత్తంలో డబ్బులు చేతకాక నానా ఇబ్బందులు పడుతూ అధిక మొత్తంలో వడ్డీ రూపంలో తెచ్చి కడుతూ ఇబ్బందులు పడుతు న్నారన్నారు. యూనియన్ బ్యాంకు వారు కూడా ఇతర బ్యాంకులో మాదిరిగానే వడ్డీ మాత్రమే కట్టించుకుని క్రాప్ లోన్లు గోల్డ్ లోన్లు రీ షెడ్యూల్ చేయాలని ఆరేమని మేనేజర్‌నికి విజ్ఞప్తి చేశామన్నారు. గత ఏడాది ఈ ఏడాది అతివృష్టి అనావృష్టి వలన రైతులు వేసిన పంటలు పెట్టు బడులు కూడా చేతకి రాక రైతాంగం తీర నష్టాల్లో ఉందన్నారు. రైతులకు రావాల్సిన ఇన్పుట్ సబ్సిడీ కానీ ఇన్సూరెన్స్ గాని రాకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజరు రైతుల మీద ప్రత్యేక ఉంచి వడ్డీ మాత్రమే కట్టించుకొని రీ షెడ్యూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేక ద్వారా తెలివేమన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోరి నాగరాజు రైతులు భీమారెడ్డి గిరిజమ్మ నరసింహులు చంద్రారెడ్డి రామయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: కేంద్రంలో ఇండియా కూటిమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఏపీసీసీ స్టేట్ ఓబిసి జనరల్ సెక్రెటరీ వడ్డే చిన్నప్పయ్య పేర్కొన్నారు .బుధవారం మండలంలోని ఉంతకల్లు గ్రామంలో రుక్మిణి పాండురంగ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి వైకాపా పార్టీలతో ప్రజలు విసిగి చెందాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజల బలంగా కోరుకుంటున్నారని ఎన్నికల్లో రాష్ట్రంలో త్రిముఖ పోటీ ఉంటుందన్నారు .రాష్ట్రానికి రావలసిన ప్రత్యేక హోదాను తీసుకురావడంలో టిడిపి వైకాపా విఫలమయ్యాయి అన్నారు ఇద్దరు ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని పేర్కొన్నారు .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి నెలకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడమే కాకుండా 500 రూపాయలు గ్యాస్ సిలిండర్లు కూడా అందిస్తామని తెలిపారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తామన్నారు. రాష్ట్రంలో టిడిపి వైకాపా పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే రాయదుర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యో గ సమస్య లేకుండా చేస్తామ న్నారు. గతంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులు గురించి ఇంటింటా తిరిగి చెప్పారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీల వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుం దన్నారు మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫెస్టో ప్రవేశ పెట్టిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చన్న, భాష, కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మారేన్న, రవి, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి

విశాలాంధ్ర–రాప్తాడు (రామగిరి): టిడిపి అధికా రంలో ఉంటేనే రాష్ట్రం అన్ని విధాలా అభి వృద్ధి చెందుతుందని మాజీ జెడ్పీటిసి రామ్మూర్తి నాయుడు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బడముద్దల రంగయ్య అన్నారు. రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లి బుధవారం బాబూషూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించుకుని చంద్రబాబు నాయుడును సీఎం చేద్దామన్నారు. మాజీ ఎంపీపీ బడగొర్ల అంజనప్ప, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, మాదాపురం శంకర, చిత్తరంజన్, బడగొర్ల నాగరాజు, సుబ్బు, కందుల నారాయణ, రాజేష్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

దంత పరిరక్షణతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. ఈ బి దేవి అనంతపురం ఆధ్వర్యంలో ప్రపంచ నోటి ఆరోగ్య శుభ్రత మాసోత్సవం సందర్భంగా బుధవారం జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ కార్యాలయం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత లో భాగంగా దంత సంరక్షణ చాలా ముఖ్యమైనది నోటి పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల దంత సమస్యలు చిగుళ్ల సమస్యలు టాన్సిల్స్ ,ఊపిరితిత్తులు గుండె సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. నోరు, దంతాలను శుభ్రంగా ఉంచుకోగలిగితే చిగుళ్ళ వాపు దంత క్షయాన్ని నిర్మూలించవచ్చు. మంచి ఆహారపు అలవాట్లు పరిశుభ్రమైన నీరు తీసుకోవడం వల్ల నోటి దుర్వాసన మరియు పోషకాహార లోపం అలాగే దంత, ఎముకల ఫ్లోరోసిస్ ను కూడా నివారించవచ్చు అని పేర్కొన్నారు. జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి. నారాయణస్వామి మాట్లాడుతూ... క్రమం తప్ప కుండా రోజు రెండుసార్లు దంత ధావన ,రెండు లేదా మూడు నెలలకు ఒకసారి టూత్ బ్రష్ మార్చ డం కనీసం ఆరు నెలలకు ఒకసారైనా దంత వైద్యున్ని సంప్రదించి తగు సలహాలు సూచనలు తీసు కోవాలన్నారు. జంక్ ఫుడ్స్ ,ఫ్రైడ్ ఫుడ్స్ , తీపి పదా ర్థములు మరియు ముఖ్యంగా పొగాకు సంబంధ ఉత్పత్తులు వాడుతున్న వారికి దంతాలు చిగుళ్ల సమస్యలతోపాటు నోటి అన్నవాహిక, జీర్ణా శయ, ఊపిరితిత్తులు మరియు గుండె సంబంధిత క్యాన్సర్లు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. మంచి జీవనశైలి ఆహారపు అలవాట్ల వలన పోషకాహార లోపాన్ని నివారించి మంచి ఆరోగ్యవం తులుగా జీవించాలన్నారు. మధుమేహం ,రక్త పోటు, గుండె సంబంధిత వ్యాధులు ఉన్న వారు నోటి శుభ్రతపై మరింత జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ ఓబులు స్టాటిస్టికల్ ఆఫీసర్ రఫీ, ఎన్‌సిడి ఆంజనేయులు, ప్రేమ్, శ్రీరామ్, కిషోర్ సిబ్బంది డెమో సెక్షన్ త్యాగ రాజు, గంగాధర్, డిఇఐసి మేనేజర్, నేషనల్ హెల్త్ మిషన్ శ్రీ కిషోర్, ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వలంటీర్ల ఫోన్‌లు స్వాధీనం చేసుకోండి

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా గ్రామ, పట్టణ వలంటీర్లు ప్రభుత్వం పరికరాల్లో ఉండే డేటాను ఉపయోగించి ఓటర్లను ప్రలోబలకు గురి చేస్తున్నారని వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవాలని తెదేపా నాయకుడు దేవినేని అవినాష్ చౌదరి రిటర్నింగ్ అధికారికి బుధవారం ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజవర్గంలో పనిచేయుచున్న వాలంటీర్లు తమ వద్ద ఉన్న ప్రభుత్వం ద్వారా తీసుకున్న స్మార్ట్ ఫోన్స్, డైవర్స్ ద్వారా ఓటర్ల డేటా ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టడమే కాక, వారిని ఒక పార్టీ వైపు ప్రభావితం చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని, అక్కడక్కడ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనుచున్న వారిని గమనించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.

టీడీపీలో చేరిన మాజీ ఎమ్పీటీడీ

విశాలాంధ్ర–బొమ్మనహాల్: బొమ్మనహాల్ మండలంలోని ఉద్దేహాల్ గ్రామానికి చెందిన వైసీపీ మాజీ ఎంపిటిసి ఇందిరమ్మ, వైసీపీ నాయకుడు లక్ష్మి రెడ్డిలు బుధవారం కాలవ శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరారు. మెట్టు గోవిందరెడ్డి రాజకీయం అరగ్రేటం చేసినప్పటి నుండి అయనకు ఇందిరమ్మ కుటుంబం ముఖ్య అను చరులు ఉన్న వారు ముల్లంగి, కొత్తపల్లి బ్రదర్స్ అధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కాలవ శ్రీనివాసులు వారికి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, టీడీపీ నాయకులు ముల్లంగి నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి లు కుమ్మరి మల్లికార్జున, వాణి జగన్నాథ్ రెడ్డి, మాజీ కన్వీనర్లు చలపతి, సుదర్శన్, ఎస్ కె మల్లీకార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, ఉద్దేహాళ్ నాగరాజు కురుబ శివ పయ్యావుల అనిల్ పయ్యావుల నాగరాజు, నవీన్, సైకిల్ షాపు హనుమంత, సంగప్ప, గ్యాస్ గోవింద, నాగరాజు, ప్రభాకర్ నాయుడు మున్నా కుమార్ మహిళా నాయకురాలు శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పర్వంగా ఖాద్రీశుని కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్

విశాలాంధ్ర–కదిరి: నవ నరసింహ క్షేత్రాలలో ఒకటైన శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా అంకురార్పణ మరుసటి రోజున శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణోత్సవం నేత్రపర్వంగా ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారథి చార్యులు, నరసింహాచార్యులు నిర్వహించారు. తొలుత యాగశాల నుంచి స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేరు వేరుగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో కళ్యాణ మండపానికి వేరు వేరుగా వేద పండితులు తీసుకవచ్చారు. సాధార ణంగా పెళ్లిని దేవతల చిత్ర పటాల పూజలో ఆదర్శ వివాహంగా చేస్తారు. లోకానికి ఆదర్శ వంతమైన భగవంతునికి అరివేణి పెళ్ళిగా వేద యుక్తంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వానికి ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ అరుణ బాబు పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీవారి వివాహం బ్రహ్మదేవుడే స్వయంగా జరిపిస్తారని స్వామి వారి తరుపున కంకణ భట్టాచార్యులు మాంగల్య ధారణ గావించారు. సాధారణ వివా హాల మాదిరిగా నరసింహుని కళ్యాణంలో కూడా తలంబ్రాలు పోసుకోవడం ఈ కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన వారు స్వామి వారికి కానుకలు చదివింపులు చదివించారు. కళ్యాణ మహోత్సవాన్ని పుర స్కరించుకొని ఆలయ ప్రాం గణం వివిధ రకాల విద్యుత్ దీపాలంకారణతో ముస్తాబు చేయగా కళ్యాణ మహోత్స వాన్ని తిలకించిదానికి వందలాది మంది భక్తులు తరలి వచ్చారు. ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితాను రూపకల్పన

విశాలాంధ్ర–రాప్తాడు: ఓటరు జాబితాను పార దర్శకంగా రూపకల్పన చేసేందుకు సమన్వ యంతో పనిచేద్దామని రాప్తాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతబాబు సూచించారు. బుధవారం సాయంత్రం స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. హేతుబద్ధత కలిగిన ఓటరు జాబితా రూపుది ద్దడంలో రాజకీయ పార్టీలు భాగస్వామ్యం అవ్వడం, ఓటు హక్కు వినియోగించేలా చైతన్యం ప్రజల్లో కల్పించాలని సూచించారు. నియోజక వర్గంలో 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు లక్ష్యంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టడం జరగాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పుల సవరణకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలన్నారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలు, వార్డు సచివాలయల్లో నోటీసులను ఉంచాలని, అదేవిధంగా వాటిని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయి బిఎల్‌ఓలు, జిల్లా స్థాయి అధికారులు సమన్వ యంతో పనిచేసి జిల్లాలో పారదర్శకమైన ఓటర్ల జాబితా రూప కల్పనకు కృషి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్య క్రమంలో ఏఈఆర్‌ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవు

విశాలాంధ్ర–కళ్యాణదుర్గం టౌన్: నియోజకవర్గంలో ఉన్న చౌక ధాన్య డిపో డీలర్లు రాజకీయ నాయకులతో ప్రచారంలో పాల్గొంటే చర్యలు తప్పవని సిహెచ్‌డిటి సుబ్రమణ్యం, తాహసిల్దార్ లు హెచ్చరించారు. బుధవారం విఆర్వోలు వీఆర్ఏలు చౌక ధాన్య డిపో డీలర్లకు సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు రాజకీయ పార్టీలలో జోక్యం చేసుకుంటే డీలర్ షిప్ ను రద్దు చేస్తామని, అదేవిధంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే వాహనాలపై రాజకీయ పార్టీల నాయకుల బొమ్మలను తొలగించాలని, అదేవిధంగా మైకుల కూడా వాటిని ఉల్లంఘిస్తే తక్షణం చర్యలు తీసుకొని డీలర్ షిప్ ను రద్దు చేస్తామని వారు హెచ్చరించారు. డీలర్లు వీఆర్ఏలు వీఆర్వోలు పాల్గొన్నారు.

గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర–శింగనమల: శింగనమల గ్రామంలో నాయి బ్రాహ్మణ కాలనీలో టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శింగనమల నాయి బ్రాహ్మ ణులు ఈ సందర్భంగా బీసీ సెల్ రాష్ట్ర కార్య దర్శి ఎం,ఆదినారాయణ మాట్లాడుతూ టీడీపీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటన్నారు. గుంటుపల్లి నాగేశ్వరరావు మంగళవారం హఠాన్మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. గుంటుపల్లి నాగేశ్వరరావుకు అనంతపురం జిల్లాకు విడదీ యరాని సంబంధం ఏర్పరచుకున్నారని, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయం ఆదరణ పథకం ద్వారా వృత్తి పరికరాలు అందజేయడంలో అనంతపురం జిల్లాకి ప్రథమ స్థానం కల్పించారని,ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. పార్లమెంట్ నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ సభ్యులు వెంకటప్ప, శింగనమల నాయి బ్రాహ్మణ సంఘం మండల మాజీ అధ్యక్షులు ముని కుమార్, శ్రీరాములు, నారాయణస్వామి, బాలకృష్ణ శివకృష్ణ, ముని, గురు ప్రసాద్, కుల్లాయప్ప, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా పోలీసుల కవాతు

విశాలాంధ్ర–శింగనమల: ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగాప్రజల్లో ధైర్యం నింపేం దుకు శింగనమల మండలంలో కవాతు నిర్వహించిన జిల్లా పోలీసులు, కేంద్ర పోలీస్ దళాలు, రాష్ట్రంలో త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కొనేం దుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేం దుకుగాను అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాలతో, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల ప్రధాన కేంద్రాలలో కేంద్ర పోలీస్ దళాలు ,సివిల్ పోలీస్ లు కవాతు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, శింగనమల సిఐ శ్రీధర్ , ఏ ఎస్సై చిదంబరప్ప ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేంద్ర పోలీసు బలగాలు, సివిల్ పోలీ సులు కవాతు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్ర మించిన ఓటుహక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేం దుకు బిఎస్ఎఫ్ సెంట్రల్ పోలీస్ ఫోర్స్, భద్రత, భరోసా, ఉంటుం దని తెలియజేసేందుకు ఈ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రశాంత యుతంగా నిర్వహిం చేందుకు ప్రజలందరూ సహక రించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనని తెలియజేస్తూ నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకో వాలని తెలియజేశారు, ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 21, మార్చి 2024

ఆర్డీటీ సంస్థకు నిధులు ఆపడం దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ నందు బుధవారం బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి నందు నిరసన తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డిటి సంస్థకు నిధులు రాకుండా సమస్యలు సృష్టించడం జరుగుతుందని కావున ఆర్డిటి సంస్థకు నిధులు రాకుండా ఉంటే అభివృద్ధిని అడ్డుకోవడం అవుతుందని పేద ప్రజల కోసం ఆర్డిటి సమస్త చదువు మీద వైద్యం మీద వ్యవసాయం మీద హెచ్ఐవి రోగుల మీద గృహ నిర్మాణము హయ్యర్ ఎడ్యుకేషన్, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఒక మినీ ప్రభుత్వాన్ని నడుపుతున్నట్లు పేద ప్రజలకు సహాయం చేస్తున్నది వాటిని నిధులు రాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యని వారు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేశారు అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పరిపాలన అధికారికి సమస్యల పట్ల వినతి పత్రాన్ని అందించారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రవికుమార్, పోతన్న, నరేష్, రామకృష్ణ, ధనుంజయ, రామంజి పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర–ధర్మవరం: భవన నిర్మాణ కార్మికుల అభివృద్ధియే ప్రభుత్వము లక్ష్యము అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికులు వివిధ పార్టీల నుండి 250 కుటుంబంలో వారు కేతిరెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో భవన నిర్మాణ కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలిపారు. వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ అభివృద్ధికి సైనికుల పని చేయాలని వారు పిలుపునిచ్చారు. అసంఘటిత రంగంలో స్వయం శక్తితో ఎదుగుతున్న భావన నిర్మాణ కార్మికులు ఆదర్శప్రాయులని తెలిపారు. తన తండ్రి కీర్తిశేషులు కేతిరెడ్డి సూర్య ప్రతాప్ రెడ్డి భవన నిర్మాణ కార్మికుల కొరకు 2003లో ప్రభుత్వం తరపున ఎండో మెంట్ భూములను నామమాత్రపు ధరకు ఇంటి స్థలాల కోసం 28 ఎక రాలను పట్టణానికి సమీపంలో వేలం పాట ద్వారా కొనే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ కొరకు ఉన్నతాధికారులతో ఒక కమిటీ వేయించి స్టాంపు డ్యూటీ తగ్గించేలా ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది అన్నారు. తదుపరి ప్రభుత్వ అనుమతితో స్టాంప్ డ్యూటీని ఏడు కోట్ల 50 లక్షల నుండి కేవలం 25 లక్షలు చెల్లించే విధంగా ప్రభుత్వం గతంలో జారీ చేయడంతో కార్మికులు సొంత ఇంటి కలలు సాకారం చేసుకోవడం జరిగిందన్నారు. ఎంతో విలువైన ఈ భూములను కార్మికులకు అందించే అదృష్టం తనకు కలగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు బాలిరెడ్డి, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, గజ్జల శివ, పెనుజూరు నాగరాజు, సీనియర్ నాయకులు ఏం బా లింగన్న, చిల్లా భాస్కర్ రెడ్డి, బడన్నపల్లి కేశవరెడ్డి, ఎస్పీ బాష, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో మడకశిర సబ్‌రిజిస్టర్

విశాలాంధ్ర–మడకశిర : ఏసీబీ అధికారులు విసిరిన వలలో మంగళవారం రాత్రి 7 గంటలకు మడకశిర సబ్ రిజిస్టర్ దామోదర్ రెడ్డి, ప్రైవేట్ రైటర్ షమీవుల్లాలు రూ.2.50 లక్షలు లంచం తీసుకుంటుండగా దాడులు నిర్వహించి పట్టుకున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారికి సంబంధించిన 8.32 ఎకరాల స్థలాన్ని రిజిస్టర్ చేయడానికి రెండు పాయింట్ 50 లక్షలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని సంప్రదించి సమాచారం ఇవ్వడంతో వీరిద్దరిని అదుపులోకి తీసుకున్నారు.డిఎస్పి వెంకటాద్రి ఆధ్వర్యంలో అనంతపురం కర్నూలు జిల్లా ఎసిబి అధికారులు ఈ దాడులు నిర్వహించారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర – ఉరవకొండ: ఉరవకొండనియోజకవర్గం గాజుల మల్లాపురం గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి హరిజన లింగన్న గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఉన్న ఇల్లు కాలిపోయి దిక్కు తోచక, ఆర్థికంగా సతమతం అవుతున్న కుటుంబ పరిస్థితిని వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి రూ.47 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. దింతో బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైస్సార్సీపీ నేతలు లింగన్నకు రూ.47 వేలు నగదు సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ భరత్ రెడ్డి, నాయకులు శంకర్ గౌడ్, ఎద్దుల వన్నారెడ్డి, ఏ వన్నారెడ్డి, షన్ముఖ్ గౌడ్, డిష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా సాగుతున్న పదో తరగతి పరీక్షలు

విశాలాంధ్ర–కొత్తచెరువు: సత్యసాయి జిల్లా వ్యాప్తంగా మూడో రోజు పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్ష జిల్లా వ్యాప్తంగా సజావుగా నిర్వహించడం జరిగిందని డీఈఓ మీనాక్షి తెలిపారు. జిల్లావ్యాప్తంగా 115 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా 22,546 మందికిగాను 21,952 మంది పరీక్షకు హాజరుకాగా జిల్లా వ్యాప్తంగా 594 మంది గైరహాజరయ్యారు అన్నారు. జిల్లా వ్యాప్తంగా 97.39శాతం హాజరయ్యారు.

వైసీపీని వీడి టీడీపీలోకి 15 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం రొద్దం మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన వారు వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన క 15 వైసీపీ కుటుంబాల వారు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు ఆధ్వర్యంలో వారు తెదేపా తీర్థాన్ని పుచ్చుకున్నారు అందరికీ కండరాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గ్రామ సర్పంచ్ మంజు, మాజీ ఎంపిటిసి నాగరాజు, ఇతర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని ప్రజలందరూ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర – ధర్మవరం: భక్తి భావాన్ని ప్రజలందరూ అలవర్చు కోవాలని దత్త విజయానంద తీర్థ స్వామీజీ తెలిపారు. ఈ సంద ర్భంగా వారు పట్టణంలోని కొత్త పేటలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానమునకు రావడం జరిగింది. ఆలయ కమిటీ, అర్చకులు స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తాదులతో కమిటీ వారితో అర్చకులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం దత్త విజయానంద తీర్థ స్వామీజీ మాట్లాడుతూ ప్రతి మనిషి నిస్వార్ధంగా ఉండాలన్నారు. ఎస్‌జిఎస్ వాలంటీర్స్ మాతృమండలి ఆలయ కమిటీ భక్తాదులు పాల్గొన్నారు.

ఘనంగా 13వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో శ్రీశాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయం 13వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు ప్రత్యేక అలంకరణ గావింపబడిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. గణపతి పూజ నవగ్రహ ఆరాధన అమ్మవారికి పంచామృ తాభిషేకము, సాయంత్రం ఉయ్యాల సేవ, మహిళలచే శ్రీలలితా సహస్రనామ పారాయణము, తదుపరి అమ్మవారికి పల్లకి సేవ తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఇంటింటా ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర–పెనుకొండ: పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో 4 వార్డు నందు బుధవారం ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్ర బాబు నాయుడుని, చేసుకుందామని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించండి

విశాలాంధ్ర–కొత్తచెరువు: పుట్టపర్తి ఎమ్మెల్యేగా రాబోయే ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించాలని పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని నారేపల్లి, మైల్ సముద్రం గ్రామాల్లో భర్త పల్లె వెంకట కృష్ణ కిషోర్, తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. రాబోయే ఎన్నికలలో టిడిపికి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ , టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ చెనరాయుడు, టిడిపి నాయకులు సుధాకర్, సురేష్, పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్కు అవకాశం ఇవ్వండి

విశాలాంధ్ర–ధర్మవరం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో నియోజక వర్గంలోని నాలుగు మండలాలలో ఫోటోలు వీడియోలు తీయడానికి మా అసోసియేషన్‌కు అవకాశం కల్పించవలసినదిగా ధర్మవరం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ,.కార దర్శి ఏవి రమణ, సహకార దర్శి ఎస్ శిక్షావలి కోశాధికారి విశ్వనాథ్, తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంకట శివరామిరెడ్డికి వారి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అసోసియేషన్ ఉపాధ్యక్షులు కృష్ణ, కార్యదర్శి రమణ మాట్లాడుతూ ప్రతి ఎన్నికలకు ఫోటో అండ్ వీడియో అవసరాలు ఎక్కువగా ఉంటాయని, ఈసారి మా అసోసియేషన్కు అవకాశం కల్పించవలసినదిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొన్నారు.

టీడీపీలో చేరినమాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ యాదవ్

విశాలాంధ్ర – అగళి : అగళి మండల మాజీ జడ్పీటీసీ రామక్రిష్ణ యాదవ్ బుధవారం అగళి మండలం నుంచి తన అనుచరులతో బైకు ర్యాలీతో మడకశిర మండలం చందకచర్లలో జరుగుతున్నా ప్రచార కార్యక్రమం లో అయన పార్టీ లోకి చేరారు. ఎన్నికల ప్రచారం లో ఉన్న టీడీపి జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఈరన్న మడకశిర మండలం చంద్రచర్ల గ్రామం లో ప్రచారం చేస్తుండగా వారికీ మద్దతుగా అగలి మాజీ జెడ్పిటిసి రామకృష్ణ యాదవ్ అయన అనుచరులు 500 మంది అగలి నుండి వచ్చిన టీడీపీ, జనసేన, భాజాబా కార్యకర్తలకు పసుపు కండవాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈరన్న రాష్ట్ర టీడీపి వక్కళిగా సాధికారసమితి కన్వీనర్ వీఎం పాండురంగప్ప జిల్లా టీడీపి కార్యదర్శి ఎస్ రవి భూషణ్ లు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాయుడు, మాజీ ఎంపిపి అశ్వాతా రామప్ప, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, మాజీ ఎంపిపి ఆదినారాయణ, రామాంజినేయులు, మాజీ ఎంపిపి బొజ్జప్ప, దామ్లానాయక్, పుల్లయ్య, నాగిరెడ్డి, డిష్ రమేష్, క్రిష్టప్ప, సుధాకర్, జయరామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం ఎమ్మెల్యే సీటు జనసేన పార్టీకే అప్పగించాలి

• జనసేన కార్యకర్తలు భారీ ర్యాలీ

విశాలాంధ్ర–ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే సీటును జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికే కేటాయించాలని కోరుతూ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ స్థానికుల కోరిక మేరకే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను విన్నవించేందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చిలకం మధుసూదన్ రెడ్డి ఓపెన్ టాప్ కార్లో తన ర్యాలీని నిర్వహిస్తూ ప్రజలకు అభివాదములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని దుష్ట పాలన నుండి కాపాడాలని పవన్ కళ్యాణ్ ఉద్యమం చేస్తుండగా తాను ధర్మవరం సేవ్ ధర్మవరం పేరుతో ధర్మవరం కాపాడేందుకు పోరాటం చేస్తున్నారని తెలిపారు. వైసిపి అరాచకాలను అడ్డుకున్నందుకు తనపై అనేక అక్రమ కేసులు బనాయించారని వారు వాపోయారు. అష్ట కష్టాలు ఓచి బెదరకుండా ప్రజలకు కార్యకర్తలకు దీటుగా నిలబడ్డారని తనకు పవన్ కళ్యాణ్ అండగా నిలబడ్డారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పట్ల తనకు అవగాహన ఉందని పార్టీని కూడా బలోపేతం చేస్తానని వారు తెలిపారు. ధర్మవరం ప్రజలు జనసేన పార్టీని కోరుకుంటున్నారని వేల జంటలకు సామూహిక వివాహాలు జరిపించి సామాజిక వేత్తగా పేరు గరించడం జరిగిందన్నారు. 1300 ఎకరాల సొసైటీ భూమిని పేదలకు పంచే క్రమంలో తమ కుటుంబ సభ్యులు ప్రాణ త్యాగాలకు పాల్పడిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ఆ భూముల్లోనే పట్టణ పరిధిలోని ఎల్ వన్, ఎల్ టు ఇందిరమ్మ కాలనీలు నిర్మించినట్లు తెలిపారు. ఈ పోరాటంలో తండ్రితో పాటు అనుచరులను బంధువులను పోగొట్టుకున్న విషయాన్ని కూడా వారు తెలిపారు. పవన్ కళ్యాణ్ తనపై నమ్మకం ఉంచి అనేక పార్టీ పదవులు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఇచ్చారని వారు తెలిపారు. ఈ భారీ ర్యాలీ కాలేజీ సర్కిల్ నుండి కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్, కదిరిగేట్ , తేరు బజార్, అంజుమాన్ సర్కిల్ మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పవన్ కళ్యాణ్ కి ప్రత్యక్షంగా విజ్ఞప్తి చేస్తూ నినదించారు. ర్యాలీలో వేలాదిమంది జనులు పాల్గొనడంతో ధర్మవరం జన సందడిగా మారింది.

పంపనూరు కొండపై బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర–ఆత్మకూరు: ఆత్మకూరు మండలం పంపనూరు సమీపాన కొండపై శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభమైనాయి. ఇందులో భాగంగా మంగళవారం వై కొత్తపల్లి గ్రామ దేవాలయంలోనున్న స్వామివారి ఉత్సవ మూరులను ఊరేగింపుగా కొండమీదికి చేర్చారు. అనంతరం విశ్వక్సేనారాధన, పుణ్యా హవాచన, రక్షాబంధన, అంకురార్పణ హెూమం నిర్వహించారు. బుధవారం స్వామివారికి ధ్వజారోహణ, కలశస్థాపన, కలశారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 21న గురువారం స్వామివారికి మూలమంత్ర హవనము, కలశారాధన హెూమం, అభిషేకాలు నిర్వహిస్తారు. 22న శ్రీ సుదర్శన హెూమం కలశారాధన హెూమం చేయనున్నారు. 23వ తేదీ స్వామి వారికి అభిషేకం, లక్ష్మీ హెూమం, గరుడోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. 24న రాత్రిపూట 10 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం వైభవంగా జరగనుంది. 25న రథోత్సవము, 26న స్వామివారి పరుష, పారువేట ఉత్సవం, 27న అభిషేకం, కలశారాధన, వసంతోత్సవము, చక్రస్నానము, మహా పూర్ణాహుతి, కుంభఉద్వాసన, ధ్వజావరోహణ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు పూర్తికానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు భక్తుల సహకారంతో పూజా కార్యక్రమాలు జరగనున్నాయి క్రీస్తుశకం 15వ శతాబ్దంలో రాయదుర్గము కేంద్రంగా పరిపాలించిన విజయనగర రాజు పంపనూరు అటవీ ప్రాంతంలో వేటకు రావడం జంతువులను వేటాడి అలసి చెట్టు కింద నిద్రించడం కలలో సింహం అలికిడి విని విల్లు ఎక్కువ పెట్టి బాణం సంధించగా ఆ సింహం కాస్త సాధువు రూపంలో ప్రత్యక్షమయ్యాడు అని నేను సింహాన్ని కాదు. లక్ష్మీనరసింహస్వామిని ఈ కొండపై నాకు ఆలయం నిర్మించి నిత్య పూజలు జరిగేటట్టు చూడమని ఆ రాజును కోరాడట .ఆ విషయం చెప్పి స్వామి అదృశ్యం కాగా తనకు కల వచ్చిన విషయాన్ని తన గురువులకు వివరించడం వారి సూచన మేరకు కొండమీద ఆలయాన్ని నిర్మించి స్వామివారికి పూజా కార్యక్రమాలు జరిగేటట్టుగా విజయనగర రాజు ఏర్పాట్లు చేశారట. అప్పటినుంచి ప్రతి ఏటా పాల్గున మాసంలో స్వామివారికి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ బ్రహ్మోత్సవాలు తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడం జరుగుతుంది.

వీఆర్వోపై వైసీపీ నాయకుడు దాడి చేయడం హేయమైన చర్య : తహశీల్దార్

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని 26 వార్డులో వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న కె. అశోక్ పై వైసీపీ నాయకులు సాకే నరసిం హులు మంగళవారం ఉదయం సచివాలయంలో దాడి చేయడం హేయమైన చర్య అని తాసిల్దార్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ భూమిని కాపాడటం ఒక ప్రభుత్వ ఉద్యోగిగా అది ఒక లక్ష్యము అని తెలిపారు. సాకే నరసింహులు సర్వేనెంబర్ 642 లో రెండున్నర ఎకరాలను స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ వేసుకున్నారన్నారు. చాలాసార్లు మా వీఆర్వో అశోక్ పలు హెచ్చరికలు జారీ చేసినా కూడా పట్టించుకోలేదని తెలిపారు. తదుపరి ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం ఆ రెండున్నర ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విషయం తెలుసుకున్న సాకే నరసింహులు సచివాలయంలో విధులలో ఉన్న అశోక పై భౌతిక దాడికి దిగడం దారుణమని, ప్రభుత్వ ఉద్యోగులపై ఈ విధంగా దాడులు చేయడం జరిగితే మాకు రక్షణ ఎక్కడ ఉంటుందని వారు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే షాకే నర్సింహులు పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సాకే నర్సింహులను అరెస్టు చేయడం పట్ల పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ముమ్ముందు ఇలాంటి చర్యలు జరిగితే తీవ్ర పరిమాణాలు ఎదుర్కోవలసి వస్తుందని వారు హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగిపై భౌతిక దాడి చేయడం సరైన పద్ధతి కాదని, ఏమైనా సమస్యలు ఉంటే వీఆర్వోకు తెలిపితే, పై అధికారి అనుమతి తీసుకొని తద్వారానే తమ విధులను కొనసాగిస్తారన్నారు. ఆర్ఐ రమాదేవి, సిఎస్‌టిసి ఈశ్వరయ్య, వీఆర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం

▸ టీడీపీతోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం :ముస్లిం సోదరులతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె

విశాలాంధ్ర – పుట్టపర్తి: వైసీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, మైనార్టీలకు టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి, కొత్తచెరువు మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి నివాసంలో సమావేశమై తమ భవి ష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఈ సంద ర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ముస్లిం మైనార్టీలకు అత్యంత పెద్దపీట వేశామన్నారు. టీడీపీ ప్రభుత హయాంలో ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. షాది మహల్స్‌గాని దుల్హన్ పథకంగాని రంజాన్ తోఫా, ముస్లిం కాంపౌండ్ వాల్ ఇంకా అనేక ఇతర పథకాలు పెద్ద ఎత్తున మంజూరు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సోదరులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కనీసం తెలుగుదేశం హయాంలో నిర్మించినటువంటి షాది మహల్స్ నిర్వీర్యం చేశారన్నారు. మైనార్టీలకు చెందిన షాది ఖానా మసీదులకు మరమ్మత్తుల కోసం ఇచ్చిన నిధులను ఖర్చు చేయకుండా ప్రాజెక్టులను అర్ధాంతరంగా నిలిపి వేసింది అన్నారు. టీడీపీ అధికారం వచ్చిన వెంటనే పూర్తి చేస్తామన్నారు. ముస్లిం మైనార్టీలకు శ్మశాన వాటిక నిర్మాణం కొరకు ఐదు ఎకరాలు స్థలాన్ని కేటాయిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ రఫీ, జామియా మసీదు ముత్వల్లీ మహబూబ్ బాషా కొత్తచెరువు మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, పుట్టపర్తి జనసేన నాయకులు అబ్దుల్, మాజీ ముత్తు వల్లీలు, బాబా వలి ఖాదర్బాషా, కొత్తచెరువు మౌలా సాహెబ్ నబి రసూల్ , అలీషా మరియు మత పెద్దలు ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం టౌన్ కన్వీనర్ అసిన్ కుళ్ళయప్పా, ననిరసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను పాటించండి

విశాలాంధ్ర–కొత్తచెరువు: ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎంపీ డీవో సిద్ధారెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివా లయ కార్యదర్శులకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినందున గ్రామాలలో ఎక్కడేగాని ప్రభుత్వ, ప్రైవేటు భవనాల వద్ద పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలుగాని, మరి ఇతరవి ఉండకూడదని వాటిని తక్షణమే తొలగించాలన్నారు. గ్రామాల్లో ఎన్నికల నిబంధనల గురించి ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సురేందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, అజయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని బీసీ హాస్టల్లో రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ 84వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా పిఎస్‌యు ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచంలో ఏ దేశంలో లేనన్ని కులాలు, మతాలు భారతదేశంలోనే ఉన్నాయని, ఇలాంటి దేశంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ లాంటి మతోన్మాద పార్టీలు దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా ఉన్నా యని తెలిపారు. దేశంలో ప్రజల ఐక్యతను దెబ్బతీసే విధంగా ప్రజల మధ్య చిచ్చు పెట్టడం జరుగుతుందని వారు ఆరోపించారు. దేశంలో మత సామ్రాజ్యాన్ని సమగ్రతను సౌభ్రా తత్వాన్ని కాపాడుకోవాలంటే బీజేపీ ప్రభు త్వం తెచ్చిన పురసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. పిఎస్‌యు నాయకులు హరి, భరత్, భార్గవ్, గిరీష్ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన పిల్లలు

విశాలాంధ్ర – పెనుకొండ: పెను కొండ రూరల్ సెక్టార్ నందు బుధ వారం మావటూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్కవాడ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి విచ్చే శారు. గర్భవతులు బాలింతలు అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే పౌష్టికాహారం వినియోగించుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నిస్తారని పిల్లల లోప పోషణను నివారించవచ్చని తెలియజేశారు. సీడీపీఓ శాంత లక్ష్మి, సూపర్వైజర్ పుష్పలత, అంగన్వాడీ కార్యకర్తలు సుమతి, సాకమ్మ, జయలక్ష్మి అంగన్వాడి హెల్పర్స్, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సభ నిర్వహణపై కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణం లోని ఎల్సికేపురంలో వైయస్సార్ కూడలి వద్ద ప్రధాన రహదారిపై ఈనెల 17వ తేదీన వైకాపా ఎన్నికల ప్రచార సభను నిర్వహిం చడంపై, ఉన్నతాధికారుల ఆదే శాల మేరకు ధర్మారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం జరిగింది. గుర్రం శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరికొందరిపై ఐపిసి 188 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ పిర్యాదు మేరకు సోమవారమే కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

పశుదాన అంగడిని ప్రారంభించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర–మడకశిర : స్థానిక పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్‌వి దాణా దుకాణ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి బుధవారం అట్టహాసంగా ప్రారంభించి దుకాణం యజమాని చందకచర్ల అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరతో కోళ్ళు, గొర్రెలు, పశువుల దాణాను రైతులకు అందించాలనే సంకల్పంతో తాను ఈ దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.రైతుల పట్ల అశోక్‌కు ఉన్న అంకితభావానికి వైసీ గోవర్ధన్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామిరెడ్డి,జడ్పిటిసి సరోజమ్మ గారి మూర్తి,కళ్ళుమర్రి శ్రీరాములు,మనూరు సర్పంచ్ తిమ్మారెడ్డి,ఎంపీటీసీ గోపాల్ నాయక్, సచివాలయ కన్వీనర్లు నారాయణస్వామి, దివాకర్, రాణా ప్రతాప్, నాగభూషణ్ రెడ్డి,నరేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు పరీక్షకు మరో అవకాశం: ఆర్జేడీ

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణంలోని బిఎస్సార్ బాలికల ఉన్నత పాఠశాలలో మొదటి రోజు తెలుగు బదులు హిందీ హిందీ పరీక్ష ప్రశ్నా పత్రమిచ్చి విద్యార్థికి రాయించారు. కానీ తప్పిదం నాగజ్యోతి పాఠశాలలో ఆన్లైన్ నమోదు సమయంలో జరిగిన పొరపాటు కారణంగా తెలుగు బదులు హిందీ అని హాల్ టికెట్ లో వచ్చిందని వారు తెలిపారు. ఆ మేరకే ఆ పరీక్షా కేంద్రంలోని ఇన్విజిలేటర్ హిందీ ప్రశ్న పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. తదుపరి ఆర్జెడి తనిఖీ చేయడం జరిగింది. ఈనెల 30వ తేదీన తెలుగు పరీక్ష రాయడానికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆర్ జె డి తెలిపారు.

మరోసారి జగన్‌ను రెడ్డిని సీఎంగా గెలిపిద్దాం

విశాలాంధ్ర–కొత్తచెరువు: రెండవ సారి ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొత్తచెరువులోని బీసీ కాలనీ, వేణుగోపాల్ నగర్, కుమ్మర వీధులలో ఆయన బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళుతూ ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షాలు ఓర్వలేక గుంపులుగా ఏర్పడ్డాయని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే ,వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలను ప్రజలు దూరం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్న కావాలో అబద్ధపు మాటలు చెప్పి ప్రలోభాలు పెట్టే పార్టీలు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. వైకాపా ప్రభుత్వ కాలములో రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని, దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా పేదలకు అద్దుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్చార్జ్ రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నాగభూషణం, జడ్పిటిసి గంగాదేవి, సర్పంచ్ రాధా నాగరాజు, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు షాజహాన్, ఎంపీటీసీ సాంబశివరెడ్డి, రఫీ, వయసు ఎంపీపీ సరళ,వైసీపీ నాయకులు. వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,ఎల్లప్ప అశోకు, వెంకట్రాముడు, మధు, అశ్వత్ రెడ్డి, రాజా, ధనుంజయ, అంగడి సత్తి అంతేనా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 21, మార్చి 2024

అవినీతి, విధ్వంసకర, పాలకులను తరిమికొడదాం

విశాలాంధ్ర–బొమ్మనహాళ్: ఐదేళ్లుగా రాష్ట్రంలో అవినీతి , అరాచక, విధ్వంసకర పాలన సాగించిన వైకాపా పాలకులను రాష్ట్రం నుంచి తరిమి కొడదామని రాయదుర్గం నియోజకవర్గం తెదేపా అభ్యర్థి కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులు నవీన్ ,సంగప్ప, సైకిల్ షాప్ హనుమంతు, దుర్గాప్రసాద్, కురుబ శివ తదితరులు గజమాలతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాల్వ శ్రీనివాసులను గజమాలతో సత్కరించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే ఎంపీ రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బలరాం రెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి తిమ్మరాజు ,ముల్లంగి నారాయణస్వామి, కొత్తపల్లి మల్లికార్జున, జగన్నాథ్ రెడ్డి, కుమ్మరి మల్లికార్జున, చలపతి, కేసప్ప ,ఆనంద్ ,ఎస్ కే మల్లికార్జున మాజీ మార్కెట్ డైరెక్టర్ కొత్తపల్లి మహేంద్ర, ఉద్దెహల్ నాగరాజు, సొల్లాపురం బాబు, మళ్ళీడు శ్రీనివాసులు, పయ్యావుల అనిల్, రమేష్, పయ్యావుల మజ్జిగ నాగరాజు, మున్నా ,కుమార్ ,వెంకటకృష్ణ, మహిళా అధ్యక్షురాలు శ్యామలా దేవి, ప్రభాకర్ నాయుడు, అప్పా రావు, గ్యాస్ గోవిందు, ఆంజనేయులు, రామస్వామి ,చెన్నప్ప ,గోపాల్, వన్నూరు స్వామి, యోగి, తెలుగు యువత అధ్యక్షులు అరుణ్, రఘు గౌడ్ ,నేమకల్ బసప్ప హనుమంతు రెడ్డి ,ఎంఆర్పి మల్లన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు శివరాజ్ ,సికిందర్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుండి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని పులకుర్తి గ్రామంలో బుధవారం టిడిపి నుండి వైసీపీలోకి సుమారు 100కుటుంబాలు రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో బుధవారం చేరారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి పార్టీలో చేరిన వారికి వైసీపీ కండువాలు వేసి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వైసీపీ సంక్షేమ పథకాలే మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేస్తాయన్నారు. అలాగే రాయదుర్గం నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ముందుగా గ్రామం ద్వారం నుండి మెట్టు గోవిందరెడ్డి వైసీపీ శ్రేణులు గజమాలవేసి మేళతాలాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్టు విశ్వనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ వన్నూరుస్వామి, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లావైసీపీ ఉపాద్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, రహంతుల్లా, తొండే వెంకటేశులు, గొల్ల సురేష్, సింగాడి మంజునాథ్, లింగమనహాళ్లి హేమంతరాజ్, ఓబుళాపురం విరుపాక్షిగౌడ, పులకుర్తి చంద్ర, ఆంజిరెడ్డి, ఆనంద్, మురడి మురళి, హనుమాపురం శివరామిరెడ్డి, గొడిశెపల్లి రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవి తాపంపై గ్రామస్తులకు అవగాహన

విశాలాంధ్ర – జేఎన్టీయూఏ: వేసవి తాపంతో ఎదురయ్యే రుగ్మతలనుపై అనంతలక్ష్మి ఇంజ నీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఇటుకల పల్లిలోని గ్రామస్తులకు బుధ వారం అవగాహన కల్పించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్ రామమూర్తి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వడదెబ్బ ముప్పు నుండి తప్పించు కోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఖలీల్ బాష, నవీన్, అధ్యాపకులు, జాతీయ సేవా పథకం కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధి పోర్టల్ ద్వారానే ఏపీజీఎల్ఐ కార్యకలాపాలు

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: అన్ని శాఖల ఉద్యోగులకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా (ఏపీజీఎల్ఐ) వ్యవహారాలన్నీ ఇకపై నిధి పోర్టల్ ద్వారా ఆన్లైన్ లో జరుగుతాయి. ఇప్పటికే పాలసీదారుల పాలసీ, స్వీకరించిన ప్రీమియం, లోన్ పొందిన వివరాలను నిధి పోర్టల్ కు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో ఏపీజీఎల్ఐ పాలసీ తీసుకున్నవారు, లోన్ పొందిన వారు ఆ పోర్టల్‌లో ఉన్న డేటాను పరిశీలించి ధ్రువీకరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జీవిత బీమా శాఖ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు ఏప్రిల్ 30 వరకు అవకాశం ఉంది. పాలసీవారిగా డేటా ముద్రించిన కాపీలు ఆయా శాఖల డీడీవోల ద్వారా పాలసీదారులకు పంపిణీ చేస్తారు. నిధి పోర్టల్ లో ఉద్యోగుల పాలసీ డేటాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే ఏప్రిల్ 30వ తేదీలోగా డైరెక్ట్ బిసిసిల్ బిఏపీజీలి ఏపీ .గోవ్.ఇన్ కు మెయిల్ ద్వారా ఏపీజీఎల్ఐ కార్యాలయం అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ఏప్రిల్ 30లోగా సవరణల కోసం ఎలాంటి అభ్యంతరాలు ఇవ్వకపోతే నిధి పోర్టల్ లో పెట్టిన డేటాను ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఖచ్చితమైనదిగా, అంతిమమైనదిగా పరిగణిస్తారని ఏపీజీఎల్ఐ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కావున అనంతపురము మరియు శ్రీసత్యసాయి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న ఏపీజీఎల్ఐ చందాదారులు బీమా నిర్దేశాలయం, మంగళగిరి వారు జారీ చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకొని వారివారి పాలసీ అకౌంట్‌లు సరిచూసుకోవలసిందిగా జిల్లా బీమాధికారి టి.భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎండ వేడిమికి చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర–గోరంట్ల: ఎండ వేడిమి విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో చలివేంద్రమును ప్రారంభించడం జరిగిందని సీఐ సుబ్బరాయుడు తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం గోరంట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన మేస్త్రి మరియు వాటర్ ప్లాంట్ యజమాని ముద్దల వెంకటరమణ మరియు ఆయన తనయుడు బాలాజీ ఆధ్వర్యంలో చలివేంద్రమును ప్రారంభించడం జరిగిందన్నారు, పోలీస్ స్టేషన్కు వచ్చే వారు మరియు ప్రతి ఒక్కరు చలివేంద్రం మరియు మజ్జిగ కేంద్రం యూ సద్వినియోగం చేసుకొని ఎండ తీవ్రతను తగ్గించుకోవాలని ఆయన కోరారు,ఈ సందర్భంగా సిఐ సుబ్బరాయుడు రిబ్బన్ కత్తిరించి నీళ్లు మరియు మజ్జిగ పంపిణీ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిటాల సునీతను గెలిపించి చంద్రబాబును సీఎం చేద్దాం

విశాలాంధ్ర–ఆత్మకూరు: మాజీ మంత్రి పరిటాల సునీతను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును సీఎం చేద్దామని మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి పిలుపునిచ్చారు. మండలంలోని రంగంపేట గ్రామంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనకు చరమగీతం పాడి సువర్ణ పాలనను తెచ్చుకుందామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూటి నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, వడ్డే నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, మాజీ కన్వీనర్లు కృష్ణమోహన్, సూర్యనారాయణ, సీనియర్ నాయకుడు కిష్టప్ప చౌదరి, బాల ఉజ్జినప్ప, రాము, నల్లప్ప, రామాంజనేయులు, అవులప్ప, కోటీశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర – అనంతపురం వైద్యం : అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సాయంత్రం సాధారణ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఈనెల 16వ తేదీన సార్వత్రిక ఎన్నికలు - 2024 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుం దన్నారు. నామినేషన్లకు తుది గడువు ఏప్రిల్ 25వ తేదీ వరకు ఉంటుందని, నామినేషన్ల స్క్రుటిని ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుందని, అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంటుందని, మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగియనుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలింగ్ జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. నామినేషన్ స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఫామ్-6 దరఖాస్తులను తీసుకోవడం జరుగు తుందని, కొత్తగా ఓటు హక్కు నమోదు అవుతున్న వారు, ఎక్కడా ఓటు లేని వారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ -7 కు సంబంధించి ఏవైనా తొలగింపులు చేయాలంటే సీఈవో కార్యాలయానికి పంపించి అనుమతి తీసుకున్న తర్వాతే తొలగింపులు చేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఈనెల 19వ తేదీ నాటికి 19,98,841 మంది ఓటర్లు ఉన్నారని, ఫామ్-6 దరఖాస్తుల పరిశీలన అనంతరం ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై నెలరోజుల పాటు యాక్షన్ ప్లాన్ ఇవ్వడం జరిగిందని, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓటు నమోదైన వారు నిష్పక్షపాతంగా ఓటు వేయడంపై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటు హక్కు వినియోగించు కోవడంపై విస్తృతంగా అవగాహన కల్పించా లన్నారు. జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 23 సహాయక పోలింగ్ కేంద్రాలతో కలిపి మొత్తం 2,236కి పోలింగ్ కేంద్రాలు చేరుకు న్నాయన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు తాగునీరు, మెడికల్ సౌకర్యం, ర్యాంప్, లైట్స్, ఫ్యాన్స్, తదితర అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగుతోం దన్నారు. ఈ సమా వేశంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎన్నికలకు సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, టిడిపి ప్రతినిధి చెరకుతోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లంకాదహనం

- కళ్ళు మిరుమిట్లు గొల్పిన బాణసంచా వెలుగులు
- హాజరైన వేలాదిమంది భక్తులు
- అశ్వవాహనం విహరించిన చంద్రమౌళీశ్వరుడు

విశాలాంధ్ర–ఉరవకొండ: ఉరవకొండ గవిమఠం శ్రీచంద్రమౌళీశ్వర స్వామివారి ఉత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అశ్వవాహనంపై చంద్రమౌళీ శ్వరుడు విహరించారు. అనంతరం లంకాదహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథోత్సవం అనంతరం జరిగే లంకాదహనం కన్నుల మిరు మిట్లు గొలిపే కాంతులతో భక్తులను అలరించాయి. ముందుగా శ్రీచంద్రమౌ ళీశ్వర స్వామి వారికి విశేష పుష్పలంకారాలు జరిపి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అశ్వవాహనంపై ఉత్సవ విగ్రహాన్ని ఉంచి భాజభజంత్రీల నడుమ ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు.పూజల అనంతరం అక్కడి నుండి లంకాదహనం జరిపే మైదానం వరకు కార్యక్రమాన్ని ఊరేగించారు. అక్కడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లంకాదహణం జరిపారు.కళ్ళు మిరుమిట్లు గొలిపే బాణాసంచాను పేల్చి లంకాదహనాన్ని కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. లంకాదహన కార్యక్రమానికి పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. దీంతో ఉరవకొండ పట్టణ పరిసరాలన్నీ జనసందోహంగా మారాయి. ఈ సందర్భంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో పీఠాధిపతి శ్రీచెన్నబసవ రాజేంద్ర స్వామి, ఉత్తరధికారి శ్రీకరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకి మఠం పీఠాధిపతి కల్యాణి స్వామి,సహాయ కమిషనర్ చిట్టెమ్మ, అర్చకులు, మఠం సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అసమర్ధ పాలనను నమ్మి మోసపోకండి

విశాలాంధ్ర – బొమ్మనహాళ్ : వైసీపీ అసమర్థ పాలనను గద్దె దించడమే లక్ష్యంగా ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తారని జగన్మోహన్రెడ్డి బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అవి నెరవేర్చకుండా ఆయనను ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉద్దేహాళ్లోని క్యాంపు, అంబేద్కర్ కాలనీలలో ఇంటిం టికి తిరుగుతూ సూపర్సిక్స్ పథకాల కరపత్రాలను అందిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అడిగారు. గ్రామంలో కాలవ శ్రీనివాసులుకు మంచి ఆదరణ లభించింది. వైసీపీ మాయమాటలు నమ్మి ఓటు వేసి మోసపోయామని వచ్చే పెన్షనన్ను వదులుకోవాల్సి వచ్చిందని కొందరు వృద్ధులు కాలవ శ్రీనివాసులుతో అన్నారు. వైసీపీ వచ్చినప్పటి నుండి ఒక్క ఇల్లు అయినా కట్టలేదని మరికొందరు మహిళలు విన్నవించారు. అనంతరం కాలవ శ్రీనివాసులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున ఆదరిస్తున్నారని మీరు గెలుస్తారని ఆశ ఉం దనే నమ్మకంతో మేము బతుకున్నామని మహిళలు మొర పెట్టుకుంటు న్నారని కాలవ శ్రీనివాసులు అన్నారు. మీరే గెలవాలని మళ్లీ పక్కాగృహాలు కట్టించాలని అర్ధాంతరంగా ఆగిపోయి న ఇళ్లను నిర్మించి పూర్తి చేయాలని కోరుతున్నారని కాలవ శ్రీనివాసులు అన్నారు. ఉద్దేహాళ్ పాత మాగాణి 500 ఎకరాలు బీడుగా మారిందని దీనిని అధికారంలోకి వచ్చిన వెంటనే కాలువను నిర్మించి పాతమాగాణి ఆయకట్టు సాగులోకి తీసుకొస్తామన్నారు. రద్దు అయిన పెన్షన్ ను ఇప్పిస్తామని ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ నిర్మించి ఈ ప్రాంతంలో అంతా రెండు పం టలు పండించి సస్యశ్యామలంగా మారుస్తామని తెలిపారు. హెచ్చెల్సీ ఆయకట్టు పరిధిలో ఎప్పుడూ పంటలు కళకళ లాడే విధంగా పనిచేస్తామన్నారు. ఇన్ని పనులు ఎవరూ చేయ లేరని అసమర్ధ మెట్టు గోవిందరెడ్డి చేయలేడన్నారు. ఉద్దేహాళ్కు వచ్చిన సందర్భంగా ఐటీడీపీ నాయకులు గజమాలతో కాలవ శ్రీనివాసులును సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బలరాంరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు యర్రగుంట్ల వెం కటేశులు, మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ ఎస్కే మల్లికార్జున, మాజీ జడ్పీటీసీలు కుమ్మరి మల్లికార్జున, వాణిజగన్నాథ్ రెడ్డి, మాజీ కన్వీనర్లు చలపతి, సుదర్శన్, క్లస్టర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ, పయ్యావుల అనిల్, మాజీ డైరెక్టర్ మహేంద్ర, సైకిల్ షాప్ హనుమంతు, నవీన్, దుర్గాప్రసాద్, పయ్యావుల మోహన్, పయ్యావుల నాగరాజు, ప్రభు, మాజీ డైరెక్టర్ నాగరాజు, సల్లాపురం బాబు, సంగప్ప, టీడీపీ నాయకులు అప్పారావు, హనుమంతు, కేశప్ప, ఎస్పీ నాగరాజు, తిమ్మరాజు, గ్యాస్ గోవిందు, శీన, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలి ..జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లు త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో సాధారణ ఎన్నికల కోసం సింగనమల నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిస్ట్రి బ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నగరంలోని జూనియర్ కళాశాలలో అనంతపురం నియోజక వర్గానికి సంబంధించి ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలిం చడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ అనంతపురం, సింగనమల నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఈవీ ఎంల కమిషనింగ్, స్ట్రాంగ్ రూమ్ ల కోసం ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచనల ప్రకారం ఏర్పాట్ల విషయమై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతపరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టా లన్నారు. పోలింగ్ సిబ్బందికి సామాగ్రిని అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్ఓ జీ.వెంకటేష్, సింగనమల ఆర్ఓ వెన్నెల శ్రీను, తహసీల్దార్ శివరామిరెడ్డి, డివిఈవో వెంకటరమణ నాయక్, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ సిద్దేశ్వర ప్రసాద్, ఈఆర్ఓలు, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర– రాప్తాడు: తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక భూమిక పోషిస్తున్నాయని, పోషక విలు వలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోందని ఐసీ డీఎస్ సూపర్వైజర్లు హేమలత, నాగరత్న తెలిపారు. బుధవారం మండ లంలోని మరూరు, కృష్ణాపురం గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అంగన్వాడి సిబ్బంది, చిన్నారులతో ర్యాలీ నిర్వహించి, అంగన్వాడి కేంద్రంలో లభ్యమయ్యే పౌష్టికాహారం తప్పక తీసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టి కాహారాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా సిరి ధాన్యాలను తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం, ప్రతిరోజు గుడ్డు అందించాలని తెలిపారు. పుట్టినప్పటినుంచి అయిదు సంవత్సరాల పిల్లలకు పిల్లల బరువు, ఎత్తు తప్పకుండా చూడాలన్నారు. అలాగే బరువు తక్కువ ఉన్న పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. ముఖ్యంగా రెండు సంవత్సరాల కంటే తక్కువగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు 1000 రోజుల సంరక్షణపై క్విజ్ పోటీలను నిర్వహించారు. 1000 రోజుల సంరక్షణపై అవగాహన కల్పించారు. శిశువు యొక్క మొదటి 1000 రోజుల సంరక్షణలో భాగంగా, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని, అలాగే బాలామృతం తినిపించాలని, ఇంట్లో తయారు చేసుకున్న అదనపు ఆహారాన్ని తినిపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు మమత, సుశీలమ్మ గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ పరీక్ష గట్టెక్కాం

విశాలాంధ్ర – జేఎన్టీయూఏ: అనంతపురం జిల్లాలో 10వ తరగతి మూడవ పేపర్ ఇంగ్లీష్ పరీక్ష మంగళవారం ఉదయం 9:30 గంటల నుండి 12:30 వరకు నిర్వహించగా, 30466 మంది హాజరుకాగా 1743 మంది గైరహాజరు అయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి ఏసి గోవిందనాయక్ తెలిపారు. ఇంగ్లీష్ పరీక్ష అంటే కాస్ట్ ఎంత భయము. పరీక్ష పట్టు సాధించాలని పరీక్ష పట్టు సాధించాలని అధ్యాపకుల తర్ఫీదు. పరీక్షపై పట్టు సడలకుండా విజ యం సాధించాలని ఆశయ సాధన విద్యార్థులలో ఉంటుంది. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు తల్లిదండ్రులు వేసవి తాపాన్ని తట్టు కోలేక పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న చెట్లు వద్ద ఉండే వేచి ఉంటూ ఇంగ్లీష్ పరీక్షలలో విద్యార్థుల పరీక్ష గట్టెక్కాము అంటే తీపి కబురు అంది స్తారని ఎదురుచూస్తూ వేసవి తాపాన్నిసైతం తట్టుకుంటూ ఉన్నారు. ఇంగ్లీష్ పరీక్ష పేపర్‌కాస్త కష్టంగానే అనిపించింది విద్యా ర్థులు పేర్కొన్నారు. గురువారం పరీక్ష లేనందున పాఠశాలకు అధ్యాప కులు తమ విధులకు యధావిధిగా హాజరుకావాలని డీఈఓ తెలిపారు.

నేడు టీడీపీ మండల విస్తృతసాయి సమావేశం

విశాలాంధ్ర–గోరంట్ల: గోరంట్ల మండలంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు నేడు గురువారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ పెనుకొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అధ్యక్షతన గోరంట్ల మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి తెలిపారు,ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షుడు బీకే. పార్థసారధి ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీ నారాయణ, నియోజకవర్గ పరిశీలకులు నరసింహురావు పాల్గొంటారన్నారు, ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలం లోని రాష్ట్ర ,జిల్లా స్థాయి నేతలు మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచ్ ల మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ లకు ,వార్డు మెంబర్లకు మాజీ వార్డు మెంబర్లకు, వివిధ పదవుల్లో ఉన్న నేతలకు ,క్లస్టర్ ఇంచార్జి ,యూనిట్ ఇంచార్జి, బూత్ ఇంచార్జి లకు, అలాగే పార్టీ అనుబంధ సంఘాలైనా తెలుగు యువత, తెలుగు మహిళా కమిటీ, టి ఎన్ ఎస్ ఎఫ్,టి ఎన్ టి యూసి, ఐటీడీపీ, ప్రొఫెషనల్ వింగ్, ముస్లిం మైనారిటీ కమిటీ ,బిసి,ఎస్సీ ఎస్టీ కమిటీ, అంగన్వాడీ కమిటీ ,పట్టణ, మండల, గ్రామ స్థాయి కమిటీ లకి, వివిధ స్థాయిలో ఉన్న జనసేన కమిటీలకు ఇతర పదవుల్లో ఉన్న నేతలకు తెలుగుదేశం పార్టీ, జనసేన కార్యకర్తలకు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల్లో భరోసా కల్పించడమే ఫ్లాగ్ మార్చ్ ఉద్దేశ్యం

విశాలాంధ్ర–అనంతపురం వైద్యం: ప్రజల్లో భరోసా కల్పించడం కోసమే కేంద్ర సాయుధ బలగాలచే సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని యల్లనూరు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ల పరిధిల్లోని పలు గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ప్రశాంత, పారదర్శక ఎన్నికలకు ప్రజలు సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. యల్లనూరు మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ పుట్లూరు సి.ఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఈరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. యల్లనూరు మండల పరిధిలోని మేడికుర్తి, 85 నిట్టూరు, యల్లనూరు, వెన్నపూసపల్లి, తిమ్మంపల్లి గ్రామాలలో ఈ కవాతు కొనసాగింది. కేంద్ర సాయుధ బలగాలతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి శివారెడ్డి, అసిస్టెంట్ కమాండర్ ధర్మేందర్ సింగ్, సి.ఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఈరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని పరిధిలోని మన్నీల, ఇటుకలపల్లి, ఆకుతోటపల్లి, కందకూరు గ్రామాలలో ఈ కవాతు కొనసాగింది. కేంద్ర సాయుధ బలగాలతో పాటు సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి జగన్‌ను రెడ్డిని సీఎంగా గెలిపిద్దాం

విశాలాంధ్ర–కొత్తచెరువు: రెండవ సారి ఓట్లు వేసి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొత్తచెరువులోని బీసీ కాలనీ, వేణుగోపాల్ నగర్, కుమ్మర వీధులలో ఆయన బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్దకు వెళుతూ ఆప్యాయంగా పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిపక్షాలు ఓర్వలేక గుంపులుగా ఏర్పడ్డాయని విమర్శించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మితే ,వచ్చే ఎన్నికల్లో సంక్షేమ పథకాలను ప్రజలు దూరం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగనన్న కావాలో అబద్ధపు మాటలు చెప్పి ప్రలోభాలు పెట్టే పార్టీలు కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని కోరారు. వైకాపా ప్రభుత్వ కాలములో రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని, దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా పేదలకు అద్దుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్చార్జ్ రమణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు నాగభూషణం, జడ్పిటిసి గంగాదేవి, సర్పంచ్ రాధా నాగరాజు, జిల్లా వక్ఫ్ బోర్డ్ ఉపాధ్యక్షులు షాజహాన్, ఎంపీటీసీ సాంబశివరెడ్డి, రఫీ, వయసు ఎంపీపీ సరళ,వైసీపీ నాయకులు. వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి,ఎల్లప్ప అశోకు, వెంకట్రాముడు, మధు పాల్గొన్నారు.